# తొలి వెలుగు

మంగళవారం,
25 జనవరి 2022

www.tolivelugu.com

హైదరాబాద్ | డిజిటల్ డైలీ (వెబ్సైట్ విజిటర్స్‌కు మాత్రమే)


## అలా చేస్తే..సీఎంతో డిన్నర్!



ఢిల్లీ, తొలివెలుగు: ఢిల్లీ సీఎం కేజ్రీవాల్ ఎన్నికల ప్రచారంలో కొత్త అంకానికి తెరతీశారు. యువతను ఆకర్షించేలా ఓ క్రేజీ ప్రకటన చేశారు. ఢిల్లీ ప్రభుత్వం పథకాలను ప్రచారం చేస్తూ సోషల్ మీడియాలో వీడియోలు పెట్టాలని కోరారు. వాటిలో బాగా వైరల్ అయిన టాప్ 50 వీడియోలను అప్‌లోడ్ చేసిన వారిని డిన్నర్‌కి ఆహ్వానిస్తానని ప్రకటించారు. కేజ్రీవాల్‌కి అవకాశం ఇవ్వండి అనే నినాదంతో ఆప్ సోషల్

పూర్తి కథనం.. https://tolivelugu.com/

## దేశానికి గర్వకారణం!



ఢిల్లీ, తొలివెలుగు:ప్రపంచంలోని దిగ్గజ కంపెనీలకు సీఈవోలుగా భారతీయ యువకులే ఉండటం దేశానికి గర్వకారణమని ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు.ప్రధాన మంత్రి రాష్ట్రీయ బాల్ పురస్కార్ హొగ్రహీతలతో ఆయన ముచ్చటించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడిన మోడీఈ అవార్డులు మీపైమరింతబాధ్యతను పెంచుతున్నాయని చెప్పారు. స్నేహితులు,కుటుంబ సభ్యులకు మాత్రమే కాకుండా సమాజానికి కూడా ఈ అవార్డు గ్రహీతలపై అంచనాలు

పూర్తి కథనం.. https://tolivelugu.com/

# మూడోస్సారి?

## గులాబీ కోట.. "పీకే" వ్యూహాలు!







సునీల్ పోయి పీకే వచ్చే టాం..టాం. టాం. టీఆర్ఎస్ రాజకీయ వ్యూహకర్తగా ముందు సునీల్ అనే వ్యక్తిని కేసీఆర్ నియమించుకొన్నాడు.అదే సమయంలో పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి పీకేతో సంప్రదింపులు జరిపి తుది ఒప్పందానికి సిద్ధం అవుతున్నాడని కేసీఆర్ కు సమాచారం అందింది. అంతే.. తక్షణం పీకేను తమ పార్టీ వ్యూహకర్తగా నియమించుకోవాలి అని భావించాడు. అందుకు వైఎస్ జగన్ ద్వారా పీకేపై ఒత్తిడి తెచ్చి రేవంత్ రెడ్డితో జరిపిన సంప్రదింపులను పక్కన పెట్టేలా చేశాడు. అప్పుడు కేసీఆర్.. పీకేతో మాట కలిపి టీఆర్ఎస్ వ్యూహకర్తగా ఉండేందుకు 200 కోట్ల రూపాయల ప్యాకేజ్ తో కూడిన ఒప్పందాన్నికుదుర్చుకున్నాడు. అంతే కాదు..ఇప్పటికే కేసీఆర్ ను ప్రధాని చేస్తానని ప్రశాంత్ కిషోర్ మాట ఇచ్చినట్టు సమాచారం. కాళేశ్వరం నిధులతో జాతీయ రాజకీయాల్లో చక్రంతిప్పుతున్నసార్‌బ్యాచ్‌కు ..వివిధ రాష్ట్రాల తో, చిన్నపార్టీలతో సన్నిహిత సంబంధాలను నెరపడం లోనూ సదరు వ్యూహకర్త మధ్యవర్తిగా వ్యవహరిస్తున్నాడని రాజకీయ పండితులు అనుకుంటున్నారు.

పూర్తి కథనం.. https://tolivelugu.com/

- కాళేశ్వరం నిధులతో జాతీయ రాజకీయాలు
- కేసీఆర్‌ను ప్రధాని చేస్తానన్న పీకే!
- టీఆర్ఎస్ వ్యూహకర్తగా ప్రశాంత్ కిషోర్
- కీలకంగా వ్యవహరించిన ఏపీ సీఎం
- జాతీయ రాజకీయాల్లో ఉడకని పీకే పప్పులు
- పీకే స్ట్రాటజీలతో అసంతృప్తిలో మమత

## కేంద్రానికి.. మేమే మోడల్

### సీఎం లక్ష్యం కూడా అదే!



హైదరాబాద్, తొలివెలుగు: తెలంగాణ పథకాలను కేంద్రం ఫాలో అవుతుందన్నారు మంత్రి కేటీఆర్. రాజేంద్రనగర్ నియోజకవర్గంలో జలమండలి చేపట్టిన ఓఆర్ఆర్ ఫేజ్–2 ప్రాజెక్ట్‌కుఆయనశంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఒకప్పుడు మంచినీటి కోసంఎక్కడ చూసినా బిందెలతో పెద్ద లైన్లు కనిపించేవన్నారు.కానీ..ఇప్పుడా పరిస్థితిలేదనితెలిపారు. ఓఆర్ఆర్ లోపల ఉన్నగ్రేటెడ్ కమ్యూనిటీలకు, కాలనీలకు మంచి నీటి సరఫరా కోసం ఈ ప్రాజెక్ట్‌ను నిర్మిస్తున్నామని చెప్పారు కేటీఆర్.తెలంగాణ పథకాలు దేశవ్యాప్తంగా అమలవుతున్నాయని..రైతుబంధుని మనం ప్రారంభించిన తర్వాత దేశంలోని 11రాష్ట్రాలు అమలు చేస్తున్నాయని వివరించారు.

పూర్తి కథనం.. https://tolivelugu.com/

## మిర్చి రైతు కన్నెర్ర..!



వరంగల్, తొలివెలుగు: పండిన పంటకు ధరలేదు,మార్కెట్‌లో దళారుల మోసం..అటు చూస్తే అప్పుల బాధలు.. ఏం చేయాలో పాలుపోక ఆత్మహత్యే శరణ్యమని భావిస్తున్నాడు మిర్చి రైతు. ఇప్పటికే తెలంగాణలో చాలామంది సూసైడ్ చేసుకున్నారు. అయినాకూడా మార్కెట్లలో పరిస్థితి ఏమాత్రం మారలేదు. తాజాగా వరంగల్ ఎనుమాముల మార్కెట్ లో రైతులు నిరసనకు దిగారు.మిర్చిధర రోజురోజుకీ తగ్గిపోతుండడంతో ఆఫీస్‌ను ముట్టడించారు.వ్యాపారులు కావాలనే ధరలను నియంత్రిస్తున్నారని ఆరోపించారు. సీజన్ ప్రారంభంలో రూ.18,600 పలికిన ధర..ఇప్పుడు రూ.17,000కు పడిపోవడంపై మండిపడుతున్నారు రైతులు.ఉత్తర తెలంగాణలోని దాదాపుఏడెనిమిది జిల్లాల నుంచి మిర్చిని అమ్మేందుకు తీసుకొచ్చారు రైతులు. వారంతా మార్కెట్‌లో ఆందోళనకు దిగారు.

పూర్తి కథనం.. https://tolivelugu.com/

## 317 రద్దే లక్ష్యం

### టీచర్లకు భరోసా..!



హైదరాబాద్, తొలివెలుగు: జీవో317 ఇష్యూను రాష్ట్రపతి, ప్రధాని దృష్టికి తీసుకెళ్తానన్నారు టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి. ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆయనతో భేటీ అయింది. ఈ జీవో వల్ల వేలాదిమంది టీచర్లు తమ స్థానికతను కోల్పోవడం జరిగిందని రేవంత్‌కి వివరించారు కమిటీ సభ్యులు. జీవోనురద్దు చేయాలని ఎన్ని పోరాటాలు చేసినా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని వివరించారు.ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో ఈనెల29న జిల్లాకలెక్టరేట్లముందు నిరసన కార్యక్రమాలు చేపడుతున్నట్లు రేవంత్ దృష్టికి తీసుకెళ్లారు.ఈ ధర్నాలకు మద్దతుగాకాంగ్రెస్‌శ్రేణులు వచ్చేలా చూడాలని కోరారు. అలాగే.. ఫిబ్రవరి 5న ఇందిరా పార్క్‌లో జరిగేమహాధర్నాలో పాల్గొనాలని రేవంత్‌ని ఆహ్వానించారు ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ సభ్యులు.ఉద్యోగ, ఉపాధ్యాయులు అధైర్యపడొద్దని ఈ సందర్భంగా ధైర్యం చెప్పారు రేవంత్ రెడ్డి.317జీవో రద్దుకై జరుగుతున్న పోరాటానికి కాంగ్రెస్ అండగా ఉంటుందని తెలిపారు. ఈ జీవో

పూర్తి కథనం.. https://tolivelugu.com/

## బడి..గుడి..ఏదీ పట్టదా?

### - కేసీఆర్ సర్కార్‌పై ఫైర్



హైదరాబాద్, తొలివెలుగు: జీవో 317ను సవరించాలని పోరాటం చేస్తున్నబీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ నిరుద్యోగుల సమస్యల పైనా ప్రభుత్వాన్ని నిలదీస్తున్నారు.తాజాగా టీచర్ పోస్టులకు సంబంధించి తెలంగాణ సర్కార్‌ను ప్రశ్నించారు. అటు.. మరో సందర్భంలో వేములవాడ రాజన్నను దర్శించుకున్నబండి రాష్ట్రాన్ని నాస్తికుల రాజ్యంగా మారుస్తున్నారని మండిపడ్డారు.గుళ్లలో కనీస సౌకర్యాలుకరవవుతున్నాయని ఆవేదన వ్యక్తంచేశారు.ఇక రాష్ట్రంలో ఖాళీగా

పూర్తి కథనం.. https://tolivelugu.com/

## 12 కోట్లు మాయం..!

హైదరాబాద్, తొలివెలుగు: ప్రస్తుత డిజిటల్ యుగంలో అంతా ఆన్‌లైన్ అయిపోయింది.ముఖ్యంగా మనీ ట్రాన్స్‌ఫర్స్‌కు సంబంధించి ఫోన్ నుంచే అన్నీపూర్తి అయిపోతున్నాయ్.పని సులువు అయినా.. ప్రమాదం మాత్రం పొంచే ఉంటోంది.ఎన్ని చర్యలు తీసుకుంటున్నా సైబర్ దాడులు మాత్రం ఆగడం లేదు. తాజాగా మహేశ్ బ్యాంకు సర్వర్ హ్యాక్ చేసి రూ.12 కోట్లు కాజేశారు.మహేశ్ కో–ఆపరేటివ్ బ్యాంక్ ప్రధాన సర్వర్ హ్యాక్ చేశారు మోసగాళ్లు.తర్వాతరూ.12కోట్లను కాజేశారు.ఆ సొమ్మును

పూర్తి కథనం.. https://tolivelugu.com/

## కమలం.. గులాబీ కొత్తలొల్లి

హైదరాబాద్, తొలివెలుగు: రైల్వే ప్రాజెక్టుల విషయంలో కేంద్రం రాష్ట్రానికి అన్యాయం చేస్తోందనేది టీఆర్ఎస్ వాదన. ఇన్నాళ్లూ కేంద్రానికి వంతపాడుతూ వచ్చి ఇప్పుడుయుద్ధం అంటుంటే అంతా డ్రామాగాఅనిపిస్తోందనేది ప్రతిపక్షాల ఆరోపణ.2014లోనే రావాల్సిన రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఇంకా మంజూరు చేయట్లేదని.. కొత్త లైన్లు వేయడం లేదని ఇప్పుడు మాట్లాడడంపైవిమర్శలువస్తున్నాయి. మూడేళ్ల క్రితమే కేంద్రం మహారాష్ట్రకు మంజూరు చేసినప్పుడు కాకుండా ఇప్పుడు నెత్తికొట్టుకోవడం వల్ల ఉపయోగం ఏంటనే ప్రశ్న

పూర్తి కథనం.. https://tolivelugu.com/

## కాష్టాలపై కార్పొ 'రేట్'.. దటీజ్ ఫినిక్స్!

- పంజాగుట్ట స్మశాన వాటికనూ వదల్లే!
- మహాప్రస్థానం సీన్ రిపీట్
- పిచ్చిపీక్స్..దళితుల బతుకులతో గేమ్స్
- కాటికాపర్లను మింగేస్తున్న వైనం
- 6 కోట్ల పరిహారం ఎవరికి ఇచ్చారో?
- తొలి వెలుగు క్రైమ్ బ్యూరో సంచలనం!






క్రైంబ్యూరో, తొలివెలుగు: ఫినిక్స్ పిచ్చి పీక్స్‌కి చేరిందంటున్నారు కాటికాపర్లు. సీఎస్ఆర్ ఫండ్స్‌తో స్మశాన వాటికలను అభివృద్ధి చేస్తున్నామంటూ.. తమ పొట్టకొట్టి కోట్లాది రూపాయలు దోచుకుంటున్నారని ఆవేదనవ్యక్తంచేస్తున్నారు. లాభమే ఆశించకుండా ఉంటే.. అభివృద్ధి చేయాల్సిన స్మశాన వాటికలు చాలా ఉన్నాయి.. అక్కడ చేసుకోవాలి. కానీ, డిమాండ్ ఉన్న స్మశాన వాటికలను తీసుకొని మెడికల్ మాఫియాతో చేతులుకలిపి కార్పొరేట్ బిజినెస్ చేస్తున్నారని దళితులైన కాటికాపరులు కన్నీరు మున్నీరు అవుతున్నారు. మహాప్రస్థానంలో కాటికాపర్లకు పట్టిన గతే తమకు పడుతుందేమోనని 18 కుటుంబాలు బిక్కుబిక్కుమంటు బతుకుతున్నాయి. ఘన కీర్తి ఉన్నపంజాగుట్ట స్మశాన వాటిక పంజాగుట్టలో ఉన్నహిందు స్మశాన వాటికకు ఘన చరిత్రఉంది. పదెకరాల చెరువు.. 52ఎకరాల విస్తీర్ణంలో ఏనుగులు వచ్చి నీళ్లు తాగిసేదతీరేప్రాంతం కావడంతో ఎనుగుల గడ్డ అనేవారు. సువిశాల మైన ప్రాంతంగా ఉండేది.రోడ్లవిస్తరణతో పూర్తిగా కుచించుకుపోయింది. కొంత భూమిని పార్క్‌గా, మరికొంత భూమిని ముస్లిం కుటుంబాలకు,దోబిఘాట్‌కి కేటాయించారు. కబ్జాకోరల్లో 15ఎకరాలు చిక్కుకుంది. ఇప్పుడు 10 ఎకరాలు కూడా

పూర్తి కథనం.. https://tolivelugu.com/

## 10లక్షల కోట్లు ఆవిరి!



ముంబై, తొలివెలుగు: దేశీయ స్టాక్ మార్కెట్లు నష్టాల బాటలో పయనించాయి. అంతర్జాతీయంగా ప్రతికూల పరిస్థితులు, రష్యా–ఉక్రెయిన్ యుద్ధవాతావరణం, ఫెడ్‌వడ్డీ రేట్ల పెంపు తప్పదనే సంకేతాలు వంటి కారణాలతో మార్కెట్లు బాగాదెబ్బతిన్నాయి. ఫలితంగా మదుపర్ల సంపద రూ.10 లక్షలకోట్లు ఆవిరైంది. సోమవారం ఉదయం ట్రేడింగ్ ప్రాంభమైన వెంటనే నష్టాల్లోకి జారుకున్నాయి

పూర్తి కథనం.. https://tolivelugu.com/

